

చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గంగాధర్‌రావు

## సీఎం సభను విజయవంతం చేద్దాం

- బీఆర్ఎస్ శ్రేణులకు రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు పిలుపు

చిన్నశంకరంపేట/రామాయంపేట, నవంబర్14: మెదక్‌లో నేడు (బుధవారం) నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగసభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏకే గంగాధర్‌రావు కోరారు. మంగళవారం చిన్నశంకరంపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సభను జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ పద్మాదేవేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మండల రైతుబంధు అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు యాదగిరి యాదవ్ సింగిల్‌విండో చైర్మన్ అంజిరెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

☛ మెదక్‌లో నేడు (బుధవారం) జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దామని రామాయంపేట బీఆర్ఎస్ నాయకులు పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం రామాయంపేట పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీల అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, గజవాడ నాగరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, కౌన్సిలర్లు దేమె యాదగిరి, చిలుక గంగాధర్, బొర్ర అనిల్, సుందర్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులు శ్యాం సుందర్, కొండల్‌రెడ్డి, కిషన్, యాదగిరి, చింటు తదితరులు ఉన్నారు.

## వైభవంగా కార్తిక పౌర్ణమి పూజలు

రామాయంపేట, నవంబర్ 14: రామాయంపేట పట్టణంలోని రామాలయంలో వైభవంగా కార్తిక మాస పూజలు నిర్వహించారు. మంగళవారం ఆలయంలోని స్వామి వారికి వెన్న, పెరుగు, పాలతో అభిషేకాలు నిర్వహించి మంగళహారతులు, నైవేద్యాలు సమర్పించారు. కార్తిక మాసోత్సవాల ప్రారంభోత్సవాల్లో భాగంగా మహిళా భక్తులు దీపాలను వెలిగించి స్వామివారిని పూలతో అలంకరించారు. అనంతరం మహిళలు కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజారులు కూర్మాచలం శ్రీనివాసచారి, సత్యనారాయణ, రాఘవేందర్‌చారి, స్వామివారికి నైవేద్యాలు, మంగళహారతులు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

यूनियन बैंक ऑफ इंडिया
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
క్రెడిట్ రికవరీ శాఖ
రీజినల్ ఆఫీస్, సిద్దిపేట
మెయిల్: crld.rosiddipet@unionbankofindia.bank

**బంగారు ఆభరణాల బహిరంగ వేలం ప్రకటన**

దిగువ సకాలంలో చెల్లించని/ NPA బంగారు రుణ ఖాతాలకు బ్యాంక్‌కు తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు దిగువ జాబితా చేయబడిన దిగువ శాఖల యొక్క యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణల వద్ద 29-11-2023న మ. 3.00 గంటలకు బహిరంగ వేలంలో విక్రయించబడతాయి. రుణ వివరాలు దిగువ విధంగా ఉన్నవి.

| క్ర. సం. | లోన్ నంబర్ | రుణగ్రహీత పేరు మరియు చిరునామా | స్థూల బరువు (గ్రాములలో) |
|---|---|---|---|
| శాఖ:చిన్న కోడూర్ పోస్ట్, చిన్న కోడూరు తాలుకా, సిద్దిపేట జిల్లా, మెదక్, తెలంగాణ-502276. మొబైల్:9813917767 | | | |
| 1 | 425406540036611 | తీపిరెడ్డి రఘుపతి రెడ్డి, మాచాపూర్, చిన్నకోడూర్ మండలం, సిద్దిపేట-502276. మొబైల్: 9705334584 | 20.70 |
| 2 | 425406540036693 | సంగెం నాగవ్వ, భర్త. రాజాయ్, ఇంటి నం. 2-19, అలీపూర్ గ్రామం, చిన్నకోడూర్ - 502276. | 23.80 |
| 3 | 425406540036624 | చౌడారం విమలవ్వ, భర్త. RA, చౌడారం గ్రామం, చిన్నకోడూర్ మండలం- 502276. మొబైల్: 9963568050 | 20.90 |
| 4 | 425406540036227 | ఆదుల్ల రాణి శభ, భర్త. ఇంటి నం. 1-3/11, మాచాపూర్ గ్రామం, చిన్న కోడూర్- 502276. మొబైల్: 9908317201 | 49.00 |
| 5 | 425406540035314 | గాజుల సాయిలు, మాచాపూర్ గ్రామం, చిన్న కోడూర్- 502276 | 20.90 |
| శాఖ:ములుగు SKLTS హార్టికల్చరల్ యూనివర్శిటీ, ములుగు, సిద్దిపేట జిల్లా -502279. మొబైల్:9701970383 | | | |
| 6 | 788406530000021 | రెడ్డి రెడ్డి శ్రీధర్ రెడ్డి, 2-81/1, ములుగు, నర్సంపల్లి - 502279. మొబైల్: 9073333888 | 23.20 |
| శాఖ: హుస్నాబాద్, అక్కన్నపేట రోడ్, కరీంనగర్ జిల్లా, హుస్నాబాద్ - 505467, మొబైల్:8125073532 | | | |
| 7 | 111316540000966 | జిల్లెల అరుణ & వీరారెడ్డి, మహమ్మదాపూర్, హుస్నాబాద్, సిద్దిపేట-505467. మొబైల్: 9652868266 | 26.50 |
| శాఖ: తుప్రాన్ ఇంటి నం. 12-108, తూప్రాన్, మెదక్, తెలంగాణ- 502334. మొబైల్ నం. 9000026536 | | | |
| 8 | 560991171704664 | బులుగు విజయ్ కుమార్, తూప్రాన్, మెదక్ - 502334. మొబైల్: 9502084651 | 31.80 |
| 9 | 560951005090905 | మోతుకు సత్యనారాయణ, ఇంటి నం. 6/201-A, శివానగర్ కాలనీ, తూప్రాన్, మెదక్ - 502334. మొబైల్ : 9440720028 | 50.00 |
| 10 | 560991171709465 | భవాని శ్యామల, ఇంటి నం. 1-51, కోనాయిపల్లి, తూప్రాన్, మెదక్-502334. మొబైల్: 9640765740 | 31.00 |

ఆసక్తి గల వ్యక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (శాఖ పేరు) పేరున రూ. 10,000/- DD/నగదు (వాపసు చేయబడేది) బయానాతో సహా వేలంలో పాల్గొనవచ్చును. ఎటువంటి కారణం తెలియజేయకుండా శాఖ మేనేజర్ వేలాన్ని అంగీకరించవచ్చును /తిరస్కరించవచ్చును/ వాయిదా వేయవచ్చును/ రద్దు చేయవచ్చును.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున

# మాయమాటలకు మోసపోవద్దు

- కాంగ్రెస్, బీజేపీ నాయకుల అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలి
- బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే పద్మారెడ్డి పిలుపు
- ఎమ్మెల్యే సమక్షంలో ఝాన్సీలింగాపూర్‌కు చెందిన 25 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక



ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న ఝాన్సీలింగాపూర్ కాంగ్రెస్ నాయకులు

రామాయంపేట, నవంబర్ 14: కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దనీ, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేశారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో 25 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామానికి చెందిన 25 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల రైతుబంధు అధ్యక్షుడు నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ మానెగల్ల రామకిష్టయ్య నేతృత్వంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంటు కష్టాలు తప్పవన్నారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ రైతుబీమా, రైతుబంధు వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. బూత్ స్థాయి నాయకులు ప్రతి ఓటరును కలిసి బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో వివరించాలన్నారు. ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో హాలియా దాసరి సంఘం సభ్యులు బసవరాజు, సత్యనారాయణ, గోవర్ధన్, యూత్ సభ్యులు బండమీది బాబు, ఎర్రబాబు, పెద్ద రాజు, తుడుం నవీన్, యేసు, కర్రె కుమార్, ప్రవీణ్, స్వామి, శాలిపేట భానుప్రసాద్, జీవన్‌బాబు, ప్రసాద్, శ్రీనువాస్, శ్రావణ్‌కుమార్, శ్యాం, పంబాల నర్సింహులు తదితరులు ఉన్నారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేస్తున్న పనులకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.



ప్రగతి ధర్మారంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

## ఇంటింటా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

రామాయంపేట రూరల్, నవంబర్14: పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే సీఎంగా కేసీఆర్ ఉంటేనే సాధ్యమని రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామ ప్రజలు అన్నారు. మంగళవారం గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న కేసీఆర్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. మెదక్ ఎమ్మెల్యేగా పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీ గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సిద్ధిరాంరెడ్డి, శ్రీశైలం, రవీందర్‌రెడ్డి, సంతోశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు హాకీలో ఉచిత శిక్షణ

రామాయంపేట, నవంబర్ 14:బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు జిల్లా హాకీ క్రీడాకారుడు, అసోషియేషన్ ఉపాధ్యక్షుడు బొంతల సత్యనారాయణ అన్నారు. మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రామాయంపేట కళాశాల గ్రౌండ్‌లో ఉచిత హాకీ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులకు ప్రతిరోజు ఉదయం 6 – 7 గంటలకు కళాశాల గ్రౌండ్‌కు వచ్చి హాకీపై అవగాహన కల్పిస్తానని, హాకీతో పాటు యోగా, కరాటే తదితర వాటిపై కూడా అవగాహన కల్పిస్తానని తెలిపారు. సాయంత్రం 5 – 7 గంటల వరకు ఉచితంగా శిక్షణ ఇస్తానని సత్యనారాయణ వెల్లడించారు.

## ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన బొలెరో.. డ్రైవర్ మృతి

రామాయంపేట, నవంబర్ 14: రోడ్డుపై నిలిపి ఉన్న ట్రాక్టర్‌ను ఓ బొలెరో వాహనం ఢీకొట్టింది. దీంతో వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు.. కింద పడిపోయిన బొలెరోను ఢీ కొనడంతో బొలెరో డ్రైవర్ మృత్యువాత పడ్డ ఘటన రామాయంపేట జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున జరిగింది. రామాయంపేట పోలీసుల కథనం ప్రకారం.. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ఉమ్రి గ్రామానికి చెందిన రాహుల్ సవాయి (25) తన బొలెరో వాహనంలో హైదరాబాద్‌కు కూరగాయాల లోడ్‌తో వచ్చి, లోడ్ దింపి తిరుగు ప్రయాణంలో రామాయంపేట జాతీయ రహదారిపై ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రాలీకి ఢీ కొట్టాడు. మృతుడి వాహనం వెనుకాలే వస్తున్న నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బొలెరో వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బొలెరో వాహన డ్రైవర్ రాహుల్ సవాయికి తలకు తీవ్ర గాయాలతో రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందినట్లు ఎస్సై.రంజిత్ తెలిపారు. ఈ విషయమై నాందేడ్ జిల్లా ఉమ్రిలో ఉన్న మృతుడి కుటుంబీకులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు రామాయంపేట ఎస్సై మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై.రంజిత్ వెల్లడించారు.

## రేపు జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలు

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 14: తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 16న (గురువారం) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయిలో ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షుడు నరసింహులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ నాచురోపతి మెడిసిన్ దినోత్సవం సందర్భంగా 'మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర' అనే అంశంపై 6 నుంచి 9వ తరగతి చదువుతున్న అన్ని యాజమాన్యాల పాఠశాల విద్యార్థులకు జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు నమ్మిన పార్టీ బీఆర్ఎస్



గ్రామస్తులకు ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న నాళం శ్రీనివాస్‌గౌడ్

నిజాంపేట, నవంబర్14: ప్రజలు నమ్మకం ఏర్పరుచుకున్న పార్టీ బీఆర్ఎస్ అని నందిగామ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాళం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన నందిగామలో ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు వివరించారు. కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, కారు గుర్తుకుకే ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గెలిపించాలని ప్రజలను శ్రీనివాస్‌గౌడ్ కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు లద్ధ సిద్దయ్య, ఎల్లవ్వ, దేవవ్వ తదితరులు ఉన్నారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

నిజాంపేట,నవంబర్14: హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణ అందరి బాధ్యత అని నందిగామ కార్యదర్శి ఆరిఫ్‌హుస్సేన్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా ఉన్న నర్సరీని సందర్శించి మొక్కలను ఏపుగా ఆరోగ్యవంతంగా పెంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రేమలత, వనసేవకులు ఉన్నారు.

## విద్యార్థుల మాక్ పోలింగ్

పాపన్నపేట, నవంబర్14: పాపన్నపేట మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు ఆవశ్యకత, ఎన్నికల నామినేషన్, ఈవీఎంలపై అవగాహన కల్పించడంతో పాటు ఓటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు డాక్టర్ బి.దేవయ్య, కిషన్, భవానీ ప్రసాద్, వెంకటేశం, గన్ను, శ్రీలక్ష్మి రవి, శ్రీనివాస్, అమీనా బేగం, పాషా తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట మంగళవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో విద్యార్థులు 'మాక్ పోలింగ్' నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు హక్కు ఆయుధం లాంటిదని, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.